తండాల గోడు తీర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- నారాయణపురంలో గిరిజన గురుకుల పాఠశాల ప్రారంభం
- చౌటుప్పల్ మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నారాయణపురం : గిరిజన గురుకుల పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 4: గత పాలకుల నిర్లక్ష్యంతో గిరిజన తండాలు అభివృద్ధిలో వెనకబడ్డాయని, స్వరాష్ట్రంలో తండాల గోడును తీర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మండల కేంద్రంలో బాలుర గిరిజన గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత 2014 నుంచి 2018 వరకు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మాత్రమే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని, తర్వాత కాంట్రాక్టర్ ఎమ్మెల్యేగా గెలవడంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీను నేరవేర్చడంతో పాటు ఇవ్వని హామీలను కూడా పూర్తి చేస్తున్నామన్నారు. మండల కేంద్రంలో రూ.2 కోట్లుతో నిర్మించనున్న గిరిజన భవనం పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో బతుకమ్మ చీరెలు లబ్ధిదారులకు, సీఎం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను గ్రామ పంచాయతీ సర్పంచులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వీరమళ్ల భానుమతీగౌడ్, వైస్ ఎంపీపీ రాజు, తాసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ రాములు, సర్పంచులు శ్రీహరి, సుర్వి యాదయ్య, దోనూరి జైపాల్ రెడ్డి, పాండురంగా నాయక్, ఒగ్గు గణేశ్, ఎంపీటీసీలు బచ్చనగోని గాలయ్య, ఈసం యాదయ్య, నర్రి పావని, నరేశ్, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, బీఆర్ఎస్‌మండలాధ్యక్షుడు లక్ష్మయ్యపాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో..

చౌటుప్పల రూరల్ : మండలంలోని ఎల్లగిరి, ఖైతాపురం, ధర్మోజిగూడెం గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డైనేజీ పనులకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతులు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పాలనలో తెలంగాణ గ్రామాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, తెలంగాణ ఏర్పడిన తరువాత గ్రామాలు అభివృద్ధి సాదిస్తూ దేశంలో అవార్డులు అందుకుంటున్నాయని తెలిపారు. కార్యక్రమాల్లో సర్పంచులు రిక్కల ఇందిరా సత్తిరెడ్డి, గుడ్డేటి యాదయ్య, చిన్నం లావణ్య, ఉపసర్పంచ్ కొంతం రామకృష్ణారెడ్డి, గోపనగోని అనిల్ యాదవ్, లింగేశ్వర్‌రెడ్డి, తగరం వెంకటేశం,గుడ్డేటి రమేశ్, జంగం నవీన్, పిశాటి బాలమణి, బత్తుల సింహచలం పాల్గొన్నారు.

- చౌటుప్పల్ : మున్సిపాలిటీపరిధిలోని తాళ్లసింగారం 2 వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,గౌడ సంఘం భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం వార్డులో పర్యటించి సమస్యలను అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్ విండో వైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బత్తుల శ్రీశైలం, కోరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మీస్వామి గౌడ్, బండమీది మల్లేశ్, గిర్కటి నిరంజన్ గౌడ్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, ఊడుగు మల్లేశంగౌడ్, బొడిగె బాల కృష్ణా గౌడ్, తాడూరి పరమేశ్, ఊదరి నర్సింహ, రమణగోని రఘు, బొంగు నగేశ్, సతీశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

మున్సిపాలిటీపరిధిలోని 10వ వార్డు ప్రజలు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని బుధవారం కలిశారు. వార్డులో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పోలోజు శ్రీనివాసాచారి, మహ్మమద్ చాంద్ పాషా, ఖదీర్ అహ్మద్, చిక్క శేఖర్, మారుపాక శ్రీశైలం గౌడ్, పోలోజు సత్యనారాయణ ఉన్నారు.

వృద్ధురాలి అనుమానాస్పద మృతి

రామన్నపేట, అక్టోబర్ 4: మండలంలోని వెల్లంకి గ్రామంలో బండ్ల మంగమ్మ(70) అనుమానాస్పందంగా మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన మంగమ్మ మంగళవారం రాత్రి ఇంటి ముందు ఉన్న నీటి సంపులోపడింది. కుటుంబ సభ్యులు అదే రాత్రి చూసి సంపు నుంచి బయటికి తీసేసరికి అప్పటికే మృతి చెందింది. మృతురాలి కుమారుడు పాండు ఫిర్యాదు మేరకు ఎస్ఐ లక్ష్మయ్య అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మునుగోడు,అక్టోబర్4 : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ మిర్యాల వెంకన్న సూచించారు. మండల కేంద్రంలోని 1వ వార్డులో సైడు కాలువలోని మురుగు చెత్తను తొలిగించే కార్యక్రమం బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు ముందుస్తుగా చేపడుతున్నట్లు తెలిపారు.

9న 104 వాహనాల ఈ-వేలం

నీలగిరి, అక్టోబర్ 4: జిల్లా వైద్యారోగ్యశాఖలోని 104 స్క్రాప్ వాహనాలు 11కు ఈనెల 9న డీఎంహెచ్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ కొండల్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో పాల్గొనే వారు పూర్తి వివరాలకు www.auction.telangana.gov.in వెబ్‌సైట్‌లో సందర్శించాలని సూచించారు. ఈనెల 7లోగా ఈఎండీ పేరుతో డీడీ చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

6న సీఎం కేసీఆర్ బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభం

- ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్లు భాస్కర్‌రావు,వీరారెడ్డి

వలిగొండ, అక్టోబర్ 4 : మండల కేంద్రంలోని వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 6న ప్రారంభమయ్యే సీఎం కేసీఆర్ బ్రేక్ ఫాస్ట్ పథకానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు బుధవారం పరిశీలించారు. అల్పాహార ఏర్పాట్ల గురించి మధ్యాహ్న భోజన సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్‌క్రిష్ణారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట డీఈఓ నారాయణరెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ శ్రీధర్, ప్రధానోపాధ్యాయుడు సుంకోజ్ భాస్కర్, ఎంపీఓ కేదారేశ్వర్ ఉన్నారు.

వలిగొండ ప్రభుత్వ పాఠశాలలో సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

బొమ్మల రామారంలో..

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాట్లను లోకల్ బాడీ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో పలు సూచనలు చేశారు. ఆయన వెంట డీఈఓ నారాయణరెడ్డి, ఎంఈఓ కృష్ణ, సర్పంచ్ కుర్మిండ్ల దామో దర్‌గౌడ్, జీహెచ్ఎం నిర్మలాజ్యోతి ఉన్నారు.

మర్యాలలో ఏర్పాట్ల తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

అంబేద్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన

చివ్వెంల, అక్టోబర్ 4 : జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై సంఘం, శరణం, గచ్చామి అనే నాటక ప్రదర్శనను హైదరాబాద్‌కు చెందిన అభ్యుదయ ఆర్ట్ అకాడమిచే ప్రదర్శన చేయనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె.దయానందరాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5న కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో సాయంత్రం 6 గంటలకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, 6న హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డితోనాటక ప్రదర్శన ప్రారంభించనున్నట్లు తెలిపారు.

హోరాహోరీగా గురుకుల క్రీడా పోటీలు

కబడ్డీ ఆడుతున్న బాలికలు

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 4: మండలంలోని శ్రీనివాసనగర్ బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా బీసీ బాలికల గురుకుల పాఠశాలల క్రీడా పోటీలు మూడో రోజూ బుధవారం హోరాహోరీగా కొనసాగాయి. అండర్ -19 విభాగంలో ఖోఖోలో ప్రథమ స్థానం దామరచర్ల గురుకుల విద్యార్థినులు, ద్వితీయ స్థానం అప్పాజీపేట గురుకులం,కబడ్డీ పోటీలో దామరచర్ల గురుకుల పాఠశాల జట్టు ప్రథమ స్థానం, మోటుకొండూరు గురుకుల పాఠశాల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్-14 ఖోఖో క్రీడలో ప్రథమ స్థానం నల్లగొండ గురుకుల జట్టు, ద్వితీయ స్థానంలో మునుగోడు గురుకుల జట్టు, కబడ్డీ పోటీలో సింగారెడ్డిపాలెం పాఠశాలజట్టు , ద్వితీయ స్థానం చందుపట్ల గురుకుల పాఠశాల జట్టు నిలిచాయి. లాంగ్ జంప్ లో ప్రథమ స్థానంలో షణ్ముక(మద్దిరాల), ద్వితీయ స్థానంలో దీపిక (అప్పాజీపేట)తృతీయ స్థానంలో మనీషా(దామరచర్ల)విద్యార్థినులు నిలిచారు.

ఖుదాభక్ష్‌పల్లిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ సురేందర్ రెడ్డి

మర్రిగూడ, అక్టోబర్ 4 : మండలంలోని ఖుదాభక్ష్‌పల్లిలో జడ్పీ నిధులు రూ.4.50 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను జిల్లా ఫైనాన్స్ కమిటీ సభ్యుడు, జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నడూ లేనంతగా గ్రామాల్లో అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంబోతు సుధాకర్ నాయక్, ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మాగిరేశ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పందుల పాండు గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు మాదగోని శేఖరయ్య, వార్డు సభ్యులు పల్లె మహేందర్, ఆంబో తు లక్ష్మణ్‌నాయక్, జాటోతు పూలమ్మ, హనుమంతు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న మాజీ సర్పంచ్ దయాకరాచారి

చౌటుప్పల్,అక్టోబర్ 4 : మున్సిపాలిటీపరిధిలోని తంగడపల్లి 6వ వార్డుకు చెందిన కేతరాజు వెంకటమ్మకు సీఎం సహాయ నిధి నుంచి రూ.52 వేలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరా చారి అందజేశారు. కార్యక్రమంలో రావుల ముత్యాలు, బొడ్డు ముత్యంగౌడ్, రావుల లింగస్వామి, కొండమడుగు శ్రవణ్‌కుమార్, ఎండి అస్లాంఖాన్, కొయ్యడ లింగస్వామి గౌడ్, పందుల నర్సింహ, కేతరాజు హరీశ్ పాల్గొన్నారు.

ఉమెన్స్ కళాశాల విద్యార్థినులకు ప్రోత్సాహకాలు అందజేత

ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులు, అధికారులు

రామగిరి, అక్టోబర్ 4 : నల్లగొండలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు మన్మద ఎక్స్‌లెన్స్ అవార్డులను బుధవారం అందజేశారు. ఇదే కళాశాలలో 1991-95 సంవత్సరంలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన పీఎస్ ఎంకే మన్మద జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు కళాశాలలో బీజడ్‌సీ గ్రూప్‌లో 2019-2022 విద్యా సంవత్సరంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థినులకు ప్రథమ బహుమతి రూ. 5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, తృతీయ బహుమతి రూ. 2 వేల చొప్పున 27 మందికి నగదును అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్‌శ్యాం, జంతుశాస్త్ర విభాగాధిపతి నరేశ్, మన్మద కుమార్తె సి.రాధారమణి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి : ఏఓ జానిమియా

సూర్యాపేటరూరల్, అక్టోబర్ 4 : ఆయిల్‌పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి జానిమియా అన్నారు. బుధవారం మండలంలోని బాలెంల రైతు వేదికలో రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై నిర్వహించిన అవగాహనలో కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈఓ ఆయేషా, రైతులు శివరాత్రి లింగయ్య, గంట సోమయ్య, బుచ్చిరాములు, యాదగిరి, బాలగోని కాటంగౌడ్, లక్ష్మయ్య, అశోక్ పాల్గొన్నారు.